## కామెడీ కథ

**'దొంగల కాలేజీ' ప్రిన్సిపాల్ బంగార్రాజుకి మనశ్శాంతిలేక మంచమెక్కి సరిగ్గా మండలం రోజులయ్యింది. బంగార్రాజు సీక్రెట్ ఫ్యామిలీ డాక్టర్ బసవరాజు ఆ టెస్టూ ఈ టెస్టూ చేసి కారణం అంతుబట్టక, ఏమి చెప్పాలో తెలీక, పరువు పోతుందని, స్వీడన్‌లో ఏదో సెమినార్ ఉందని చెప్పి చడీచప్పుడు చేయకుండా భీమవరం చెక్కేసాడు.**

ఇక బంగార్రాజు భార్య కాంతం... ఏదో వ్రతం చేసినట్లు వారానికి కనీసం ఒక కొత్త సినిమా అయినా డీటీయస్ థియేటర్‌లో చూడకపోతే ఆమెకి వ్రతభంగం అయినట్లే. అంత పరమ 'సినీ'మణి ఆమె. అటువంటి కాంతం కూడా తనకు వ్రతభంగం అవుతున్నా లెక్క చేయకుండా బంగార్రాజుకి పరిచర్యలు చేసి చేసి, ఆ చేసిన శ్రమ కంటే, సినిమాలకు దూరమైపోతున్నాననే బెంగతో చిక్కి సగమయింది.

* * *

# ఆన్‌లైన్ చోరీ క్యాంప్

అసలు ఈ బంగార్రాజు ఎవరనే ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళితే..

బంగార్రాజుకి ఊహ తెలిసినదగ్గర్నుండీ దొంగతనాలు చేస్తూనే వున్నాడు. కాకపోతే హత్యలు చేసేంత సీన్ ఉన్న దొంగ కాదు. ఇతని ప్రత్యేకత-ఇంత సర్వీసు ఉండి కూడా ఒక్కసారి కూడా పోలీసులకి దొరక్కపోవడమే బంగార్రాజు గొప్పదనం. వీరప్పన్ ఫొటో అయినా పేపరు వాళ్లకి, పోలీసులకి దొరికింది కాని బంగార్రాజు ఎలా వుంటాడో, ఎక్కడ ఉంటాడో వాళ్లు ఎవరూ కనిపెట్టలేకపోయారు. తమ వృత్తికే 'వన్నె' తెచ్చాడని దొంగల కమ్యూనిటీ వారంతా కలిసి బంగార్రాజుని 'వెన్న'తో అభిషేకించారు కూడా. బంగార్రాజు చదివింది ఐదో తరగతి కానీ ఆ పేపరూ ఈ పేపరూ చదివి ఎక్కడలేని నాలెడ్జ్‌ని సంపాదించాడు. కుప్పలు తెప్పలుగా ఆస్తులు సంపాదించాడు. తనను ఇంతవాడిని చేసిన దొంగల కమ్యూనిటీకి ఏదైనా సేవ చేసి తరించిపోవాలని తపించిపోయి 'దొంగల కాలేజీ'ని స్థాపించాడు. బంగార్రాజు దొంగల కాలేజీ నుంచి '420' గ్రేడింగ్‌తో బయటికి వస్తే అది ఐఐటి సర్టిఫికెట్ కంటే విలువైనదని దొంగల నమ్మకం. కాకపోతే ఇప్పటివరకూ ఆ గ్రేడింగ్ ఎవరికీ రానేలేదు. బంగార్రాజుకి పోటీగా వేరేవాళ్లు ఒకటి రెండు కొత్త కాలేజీలు తెరిచినా ఆయనతో పోటీపడలేక మూసేసారు.

దొంగల కాలేజీలో నియమాలు కఠినాతి కఠినం. స్టూడెంట్స్ ఒకరితో ఒకరికి ఎటువంటి సంబంధాలు ఉండకూడదు. ఎవరు ఎక్కడ వుండేది ఎవరికీ తెలియకూడదు. కేవలం 'రహస్య స్థలం'లో వున్న దొంగల కాలేజీలో మాత్రమే కలవాలి. కోర్సు పూర్తయ్యేలోపు మాత్రమే ప్రిన్సిపాల్‌తో మాట్లాడవచ్చు. ప్రాజెక్ట్ వర్క్ చేసి పాస్ అయితే ఆ ఏరియా వదిలి వెళ్లి వేరే ప్రాంతంలో సెటిల్ అవ్వాలి. పాత పరిచయాలు అనేవే ఉండకూడదు. పొరపాటున ప్రాజెక్ట్ వర్క్ ఫెయిల్ అయితే తిరిగి కోర్సులో జాయిన్ కావల్సిందే. ఇంత స్ట్రిక్ట్ కాలేజీ కాబట్టే బంగార్రాజు కాలేజీకి అంత క్రేజ్ పెరిగిపోయింది.

* * *

అటువంటి బంగార్రాజు ఎందుకిలా అయిపోయాడో కాంతానికి కూడా అంతుపట్టలేదు. తన సినిమా వ్రతభంగం ఇక కంటిన్యూ చేయడం ఇష్టం లేక బంగార్రాజు బాధకు కారణం చెప్పమని నానారకాలుగా ప్రాధేయపడింది కానీ బంగార్రాజు నోరు విప్పనేలేదు.

"ఏమయ్యోవ్! ఏమయ్యిందో చెప్పమని నిన్నెంత బతిమాలినా నీ గుండె కరగటం లేదు. నేను బయటికి వెళుతున్నా. ఏవైనా లేటెస్ట్ 'యూత్' సినిమా సీడీలన్నా తెచ్చుకుని చూస్తా" విసిగి వేసారిన కాంతం బయటికి వెళ్లబోయింది.

లేటెస్ట్ యూత్ సినిమాల పేరు వినగానే ఒక్కసారిగా బంగార్రాజు ఒళ్లు జలదరించిపోయింది. కారణం లేకుండా పళ్లికిలించి నవ్వే హీరోలు, చెడ్డీలు తొడుక్కున్న హీరోయిన్లు, వాళ్లతో తొట్టిగ్యాంగ్ ఫ్రెండ్స్ ఒక్కసారిగా కళ్ల ముందు ప్రత్యక్షమయి డాన్స్ చేసినట్లు అనిపించేటప్పటికి బంగార్రాజు జావగారిపోయాడు.

"కాంతం! నేనేం పాపం చేసానే? ప్లీజ్ ఆ పని మాత్రం చేయకు. బతికుంటే బఠానీలు తిని బతుకుతా. ఇటురా! నా బాధకు కారణం చెబుతా" ప్రాధేయపడ్డాడు బంగార్రాజు. కరుణించిన కాంతం మెత్తబడటంతో తన గోడు వెళ్లబోసుకున్నాడు బంగార్రాజు.

"కాంతం! రోజూ పేపరు చదువుతుంటాను కదా! ప్రపంచం అన్ని రంగాలలో ఎంతో ముందుకు పోతుంది తెలుసా? ఇప్పుడు టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిందంటే ఎలుకలను చంపటానికి, పిల్లులను తరమటానికి కూడా రకరకాల కంప్యూటర్ ప్రోగ్రాంలు తయారుచేసారు. వాళ్ల పేర్లు, ఫొటోలు రోజూ పేపర్లలో వస్తున్నాయి. రోజూ ఏదో ఒకటి కనిపెట్టారని చిన్న చిన్న పిల్లల పేర్లు కూడా పేపర్లలో, టీవీలో వస్తున్నాయి. మన ముఖ్యమంత్రి పేరు చూడు- కంప్యూటర్ల వల్లే కదా అందరికీ తెలిసింది. ఇవన్నీ చూసి నా బ్రతుకు వ్యర్థం అనిపిస్తోందే! ఈ కాలేజీ పెట్టి ఎంతో కొంత సేవ చేస్తున్నా ఇంకా ఏదో లోటనిపిస్తోంది. ఏదైనా పెద్ద ప్రాజెక్ట్ చేపట్టి నా పేరు ప్రపంచమంతా మార్మోగిపోయేలా చేసుకోవాలని ఉంది. నా వయసయిపోతుంది. ఇక రిటైర్‌మెంట్ తీసుకోవాలి. కాలేజీ నా తరువాత ఉంటుందో ఉండదో తెలియదు. మన పిల్లలంటావా.. నన్ను ఛీకొట్టి ఈ వృత్తి వద్దని ఫారిన్ వెళ్లిపోయారు. ఈ నా లైఫ్ క్లైమాక్స్‌లో నేను ఏమయిపోయినా ఫరవాలేదు. ఏదో ఒకటి చేసి నా పేరు ప్రఖ్యాతులు ప్రపంచమంతా మార్మోగిపోవాలి. ఇప్పటివరకూ మన దొంగల కమ్యూనిటీకి ఎవరూ చేయని సాయం చేయాలి. ఈ బాధే నన్ను పురుగులా తొలిచేస్తోంది. ఇది ఎలా చెయ్యాలి అన్నదే ఇన్ని రోజులూ నా బాధకు కారణం"

"ఏమయ్యా! ఇప్పుడు నీకేం తక్కువయ్యింది చెప్పు. మనకి సంపాదన ఇక చాలు అని చెప్తే వినవు. నిన్ను ఒంటరివాడిని చేసి పోలేకే కదా పిల్లలు ఎంత రమ్మని చెప్పినా వాళ్లతో ఫారిన్ వెళ్లలేదు. ఇప్పుడైనా వెళ్లిపోదాం. ఇప్పటిదాకా నువ్వు సంపాదించిన ఆస్తి, సంపాదించుకున్న పేరు చాలులే. ఇంకా పెద్ద పేరు కావాలంట!" ఈసడించుకుంది కాంతం.


"నిశానిదానా! నీకేం తెలుసు? చూస్తూ వుండు. నా పేరు ప్రపంచమంతా తెలిసిపోయేలా ఏదో ఒకటి చేస్తా. అయినా నా బాధ నీకు చెప్పుకోవడం దండగ!" ఛాలెంజ్ చేసాడు బంగార్రాజు.

మూతి ముడుచుకుని వంటగదిలోకి దారితీసింది కాంతం.

"ట్రింగ్ ట్రింగ్... టిక్కుం టిక్కుం... భౌ భౌ..." వింత వింత శబ్దాలతో బంగార్రాజు చేతిలో సెల్‌ఫోన్ మోగింది.

"హలో! గురువుగారు నేను లంబోని. ఎలా వున్నారు? కాలేజీకి ఎప్పుడు వస్తున్నారు? నా ప్రాజెక్ట్ వర్క్ పెండింగ్ వుంది. స్టూడెంట్స్ అంతా క్లాసులు, ప్రాక్టికల్స్ లేక బోరు కొట్టి బాధపడుతున్నారు. ఎప్పుడు వచ్చేదీ చెప్పండి" అడిగాడు బంగార్రాజు ప్రియశిష్యుడు, దొంగల కాలేజీ ఫస్ట్ ర్యాంకర్ 'లంబో' అనబడే లంక బోడయ్య. ఎవరూ ఎవరిని పేరుపెట్టి పిలవకపోవడం, కోడ్ నేమ్స్‌తో పిలుచుకోవడం, దొంగల కాలేజీ గుట్టు రట్టవకుండా బంగార్రాజు పెట్టిన నియమాలు.

"నేను ఫోన్ చేసి చెప్తా శిష్యా! కొంచెం ఓపిక పట్టండి. అతి త్వరలో మనం కలుస్తున్నాం" ఫోన్ మాట్లాడి ప్రక్కన పెడుతుండగా తళుక్కున మెరిసిందొక ఐడియా బంగారాజు బ్రెయిన్‌లో.



'యాహూ... రీడిఫ్...' అని త కు తెలిసిన రెండు మెయి ల్స్‌ను తలుచుకుని ఐడియా వ చ్చిన సంతోషంలో భార్యను తటాలున ఎత్తుకొని గిరగిరా తిప్పి కంట్రోల్ చేయలేక దబ్బున క్రిందపడ్డాకగానీ బంగా రాజుకి తన భార్య బరు వెంతో గుర్తురాలేదు. ఏమైతేనే . తన అదృష్టం బాగుండి గాయాలు లేకుండా బయటప ందుకు తనను తానే అభి నందించుకున్నాడు. బంగార్రా ఆ ఆనందంతో బెలూ న్‌లా ఉబ్బిపోయాడు. 'తను ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చేసుకోబోతున్నాడు' బంగా రాజుకి వచ్చిన ఐడియా ఏమిటో తెలుసుకోవడానికి తెగ ప్రయత్నించి ఊరుకుంది కాంతం. 'అంతా సక్సెస్ అయ్య క టీవీల ద్వారా, పేపర్ల ద్వారా నీకే తెలుస్తుందిలే' మన ంలో అనుకున్నాడు బంగా ర్రాజు.

బంగార్రాజుకి వచ్చిన ఐడియ నే 'ఆన్‌లైన్ చోరీ'. ఇప్పటి వరకూ బంగార్రాజుకి, దొంగల పంచానికి తెలిసి ఆన్‌లైన్ చోరీ ఎక్కడా నిర్వహించలేదు. క్కడా చదవలేదు కూడా. 'తన వానాకాలం చదువుతో టర్నెట్, డిగ్రీనెట్ ప్రోగ్రా మ్‌లు తాను రాయలేడు, తన అంత సీన్ లేదు. కాబట్టి తను సెల్‌ఫోన్‌తో డైరెక్షన్ ఇస్తు టే అవతల తన శిష్యులు దొంగతనం చేస్తుంటే? తన డియాను తలుచుకుని బంగార్రాజు శరీరం సంతోషంత పులకరించిపోయింది.

వెనువెంటనే బంగార్రాజు త్తం కార్యక్రమం ప్లాన్ చేయడం శిష్యులకు ఇన్‌ఫార్మ్ యడం క్షణాల మీద జరి గిపోయింది. దాని ప్రకారం కా ర్యక్రమం దొంగల కాలేజీ ఆవరణలో నిర్వహిస్తారు. అక్క నుండి బంగార్రాజు సెల్ ఫోన్‌లో సూచనలిస్తుంటే, ప్రి య శిష్యుడు 'లంబో' అవి ఫాలో అవుతూ పని పూర్తిచేసి, రిగి ఇక్కడ ఎవరికీ కనిపిం చకుండా ఇండియాలో ఎక్కడికైనా పారిపోవాలి. ఇదీ ఆ ప్రాజెక్ట్. ఇంత గొప్ప ప్రాజెక్ట్ చరిత్రపుటల్లో ఎక్కకుండా ఏదో ఆషామాషీగా జరిగిపోతే ఎలా? దీనికి ముహూర్తం... ఓ గొప్ప శుభదినం... అది బంగార్రాజు పుట్టిన రోజు. అది ఫిక్స్ చేసిన మరుక్షణం కార్యక్రమానికి ఏర్పాట్లన్నీ చకచకా జరి గిపోయాయి. తన పుట్టినరోజు నాడు తను నిర్వహించ చేయే కార్యక్రమాన్ని తలుచుకుంటూ ఆరోజు వచ్చేవ రకూ కంటిమీద కునుకు లేకుండా రోజులను దొర్లించాడు బంగార్రాజు.

★ ★ ★

అందరూ ఆత్రుతగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఆ రోజే 'ఆన్‌లైన్ చోరీ' లైవ్. దొంగల కాలేజీ అంతా కోలాహలంగా వుంది. డయాస్ మీద తన సెల్‌ఫోన్‌తో బంగార్రాజు కూర్చుని ఉన్నాడు. వేదిక చుట్టూరా సీని యర్ దొంగలు, జూనియర్ దొంగలు, అప్రెంటీస్ దొంగలు ఒకప్రక్క, దొంగ పత్రికల నుండి వచ్చిన దొంగ జర్నలిస్టులు ఒక ప్రక్క కూర్చుని ఉన్నారు. గురువుగారు సృష్టించబోతున్న సంచలనాత్మక రికార్డ్ కోసం అంతా ఆస క్తిగా ఎదురుచూడసాగేరు. గురువుగారితో కేక్ కట్ చేయించి ఒక ముక్క తినిపించి, బర్త్‌డే విషెస్ చెప్పి క్షణాల్లో సిటీలోకి దూసుకుపోయాడు 'లంబో'. ఓ ప్రక్క అంతా హేపీ బర్త్‌డే చెబుతుండగా కార్యక్రమం ప్రారంభ మైనట్లు ప్రకటించాడు బంగార్రాజు. సిటీలోకి వెళ్లిన 'లంబో' తనకు నచ్చిన ఇల్లు చూసి బంగార్రాజుకి ఫోన్ చేయాలి. అప్పటినుండి బంగార్రాజు అవసరమైనప్పు డల్లా లంబోకి సలహాలు ఇస్తాడు. ఇదీ కార్యక్రమం.

**మల్లిరెడ్డి వరప్రసాద్**

బంగార్రాజు, స్టూడెంట్స్, అతిథులంతా ఉత్కంఠతో ఫోన్‌వైపే ఆసక్తిగా చూడసాగేరు. సరిగ్గా పావుగంట తరు వాత ఫోన్ రింగవటం మొదలైంది. తను సాధించబోతున్న రికార్డ్ ఊహించుకుని, ప్రేక్షకులందరి వంకా గర్వంగా ఓ చూపు చూసి స్టైల్‌గా ఫోన్ తీసాడు బంగార్రాజు. ఒక్కసా రిగా కాలేజ్ అంతా చప్పట్లతో మార్మోగిపోయింది.

"గురువుగారూ! నేను లంబోని. నేను 'స్పాట్'కి వచ్చాను. మీరు చెప్పినట్లే ముందుగా ఆటోని మాట్లాడి వచ్చాను. ట్రాలీతో సహా బయట రెడీగా ఉంది. డ్రైవర్‌ని భోజనం చేసి రమ్మని డబ్బులిచ్చి పంపాను. ఓ అరగంటలో రావచ్చు. ఇంటిని అబ్జర్వ్ చేసాను. ఒక్క పిట్ట కూడా లేదు. నేను వెనకవైపు వెళ్లి ఇంట్లోకి ఎంటర్ అవుదామనుకుం టున్నాను" కంప్లీట్ డీటైల్స్ చెప్పాడు లంబో.

"ఫస్టాఫ్ ఆల్, ఆల్ ది బెస్ట్. క్యారీ ఆన్ మిస్టర్ లంబో" కార్యక్రమాన్ని ప్రారంభించాడు బంగార్రాజు.

"గురువుగారూ, ఇంటివెనుక ఉన్నాను. గోడ చాలా ఎత్తుగా ఉంది. లోపలికి దూకగలనంటారా?" కొంచెం సందేహంగా ప్రశ్నించాడు.

"ఏమయినా చెట్లు ఉన్నాయా?"

"ఆ ఆ ఒకటి ఉంది. కాని అరటి చెట్టు"

బంగార్రాజుకి లంబోమీద కోపం వచ్చింది. "లంబో! కాలం చాలా విలువైంది. వేస్ట్ చేయకు. అవసరమైన విష యాలు చెప్పు"

లంబో ఏమీ మాట్లాడలేదు.

"సరేలే. చెట్టు లేకపోయినా ఫరవాలేదు. కొంచెం వెను

కకు పరిగెట్టి వెళ్లి ఒక్క ఉదుకుతో గోడను దాటేయ్. 'ఒక్కడు' సినిమాలో మహేష్ బాబు గాలిలో ఎగిరి వెళ్లాడు చూడు, అది తలుచుకో"

సరిగ్గా.. రెండు నిముషాల తర్వాత దబ్‌మన్న శబ్దం వినపడింది బంగార్రాజుకి. కాని కుక్కురుమన్న శబ్దం కూడా వినపడలేదు. బంగార్రాజు కంగారుపడ్డాడు.

'కొంపదీసి లంబో కాలుగాని విరిగిందా? కుక్కగాని పట్టుకొందా? లేక ఎవరికైనా దొరికిపోయాడా? నో నో.. అలా జరగటానికి వీల్లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కార్యక్రమం సెంట్ పర్సెంట్ సక్సెస్ కావలసిందే' తనలో తానే అనుకున్నాడు. 'మరి ఏమైనట్లు?'

"గురువుగారూ.. గురువుగారూ నాకు నోట మాట రావడం లేదు"

"ఏమయ్యింది లంబో?" ఆతృతగా ప్రశ్నించాడు బంగార్రాజు.

'ఓరి దేవుడా నేను అనుకున్నంత పనీ అయిందన్న మాట!' బంగార్రాజుకి టెన్షన్ ఎక్కువైంది.

"ఇది ఇల్లో లేక సినిమా సెట్టింగో అర్థం కావడం లేదు గురువుగారూ. ఎంత పెద్ద ఇల్లో. అబ్బ ఈ గార్డెన్, ఇవి చూస్తుంటే ఫొటోలు తీసుకోవాలనిపిస్తోంది. నమ్ముతారా?"

"నాయనా లంబో! నీకంత ఇదిగా వుంటే నిన్ను నా ఖర్చులతో రామోజీ ఫిల్మ్‌సిటీకి తీసుకువెళతా. ముందు నువ్వు వెళ్లిన పని పూర్తి చేసుకో! ఆలస్యం అమృతం కషాయం" శిష్యులవైపు ఓ లుక్కు విసిరి లంబోకి సలహాఇచ్చాడు బంగార్రాజు.

"గురువుగారూ! నిజంగా నా పంట పండింది. ఇలాంటి ఇంట్లో చిన్న దొంగతనం చేసి దొరికిపోయినా ఫరవాలేదనిపిస్తుంది. ఇంటి వెనకాల ఉన్న బ్యాక్ డోర్ కూడా ఎంత కళాత్మకంగా ఉందంటే... నేను వర్ణించలేను. దీనిని బద్దలు కొట్టాలంటే మనసొప్పటం లేదండీ!"

"యూ ఫూల్! సెంటిమెంట్స్ వద్దు. అదేదో నీ సొంతిల్లు అయినట్టు బాధపడితే ఎలా? బ్రేక్ ది డోర్. వన్...టూ... త్రీ" దొంగోపదేశం చేసాడు బంగార్రాజు.

"హమ్మయ్య... లోపలికి వచ్చాను. కళ్లు చెదిరిపోతున్నాయంటే నమ్మండి. ఇంద్రభవనంలా వుంది"

"వరల్డ్‌లో నాకు తెలిసి ఇలాంటి 'ఆన్‌లైన్ చోరీ' నిర్వహించడం ఇదే మొదటిసారి. నేనంటే నేనే! ఇది చరిత్రపుటల్లో.. నా జీవిత చరిత్రలో.. ఒక చిరస్మరణీయమైన రోజు" పొంగిపోతూ చెప్పాడు బంగార్రాజు.

"అవును గురువుగారూ! మీలాంటి గురువు దగ్గర శిష్యరికం చేయడం నా అదృష్టం" అడ్డంగా వాదించి గురువుగారి మూడ్ ఆఫ్ చేయకూడదని చెప్పాడు లంబో.

"నాకు ఈ ఐడియా రావడం, నా పుట్టిన రోజు నాడే ఇది మనం నిర్వహించడం.. నువ్వు ఇంద్రభవనం లాంటి ఇల్లు పట్టడం. నిజంగా టెలిఫోన్ కనిపెట్టినప్పుడు గ్రాహంబెల్ పొందినంత సంతోషంగా ఉంది నాకు. నేను చాలా గొప్పవాడినని నిరూపించుకోబోతున్నా. నేను చాలా గ్రేట్! ఏమంటావ్?"

గురువుగారి సొంత డబ్బా ఎక్కువవడంతో లంబోకి ఒళ్లు మండింది.

"గురువుగారూ! చిన్న రిక్వెస్ట్. మీరు ఏమీ అనుకోకపోతే 'ది గ్రేట్' అని మిమ్మల్ని పొగిడే అవకాశం నాకివ్వండి. మిమ్మల్ని మీరే పొగిడేసుకుంటే మీ ఆయుష్షు తగ్గిపోద్ది. మీరిలా లెక్చర్ ఇస్తుంటే అసలు నేనిక్కడికి దేనికి వచ్చానా అని సందేహం వచ్చేలాగుంది"

లంబో మాటలకి ఒక్క నిముషం తెల్లబోయినా అది బయట పడనీయకుండా ఓ దొంగ నవ్వు నవ్వి కార్యక్రమం కొనసాగించాడు బంగార్రాజు.

"గురువుగారూ! టీవీ, సీడీ ప్లేయర్, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్ అన్నీ బయటపెట్టాను"

"పిచ్చివాడా! ముందు డబ్బు, బంగారం లాంటివి ఎక్కడ ఉన్నాయో వెతుకు. అవి దొరికితే ఈ ఫ్రిజ్, వాషింగ్ మెషీన్‌ల కంపెనీలనే కొనుక్కోవచ్చు"

"మీరు నిజంగా గ్రేట్ గురువుగారూ" మనస్ఫూర్తిగానే చెప్పాడు లంబో.

"గురువుగారూ, బెడ్‌రూమ్‌లోకి వచ్చాను. రెండు అల్మారాలున్నాయి. మీరిచ్చిన మాస్టర్ 'కీ'తో ట్రై చేస్తున్నా. గురువుగారూ.. సూపర్.. ఒక్క దెబ్బతో బద్దలుకొట్టే పని లేకుండానే అల్మారా ఓపెన్ అయిపోయింది" సంబరంగా చెప్పాడు లంబో.

"సీక్రెట్ రేక్స్ లాంటివి ఉంటాయి. బట్టల మధ్యలో, చీరల మడతల్లో"

"కరెక్ట్ గురువుగారూ! థాంక్యూ. అబ్బ క్యాష్ ఎంతుందో నమ్మలేరు. మంచి సలహా ఇచ్చారు. సంచుల్లో ప్యాక్ చేస్తున్నా. అమ్మో బంగారం బిస్కట్లు. చూస్తేనే ముద్దొస్తున్నాయి. మూడు సంచులు నిండాయి. ఇల్లంతా గుల్లయినట్టే"

"వెరీగుడ్! ఎక్సలెంట్. అన్నీ ఆటోలో వేసుకొని వెంటనే అక్కడి నుండి అర్జంటుగా బయటపడు"

"గురువుగారూ! మీరు ఏమీ అనుకోనంటే ఒక చిన్న రిక్వెస్ట్. ఇక్కడ ఇంట్లో బిరియానీ స్మెల్ ఘుమ ఘుమలాడుతోంది. నాకూ ఆకలిగా ఉంది. ఓ రెండు ముద్దలు తిని బయలుదేరమంటారా?" రిక్వెస్టింగ్‌గా అడిగాడు లంబో.

"ఓరి శిష్యా! దీనికి కూడా పర్మిషన్ అడిగావంటే నేను నీలాంటి శిష్యుడిని పొందినందుకు నిజంగా గర్విస్తున్నాను. నువ్వు కూడా గొప్పవాడివే. ఆ పని కూడా కానిచ్చెయ్. గురువుగారి సలహా-టేకు చెట్టు కలప" గొప్ప కొటేషన్ చెప్పినట్టు ఫీలయ్యి, శిష్యుల వంక ఓసారి గర్వంగా ఓ చూపు చూసి మీసం మెలేసాడు బంగార్రాజు.

* * *

నాన్‌స్టాప్‌గా గురువుగారితో మాట్లాడుతూ చోరీ సొత్తుతో ఆటోలో రైల్వేస్టేషన్ వైపు దూసుకుపోయాడు లంబో.

## ఈ బంధం ఏనాటిదో?

**కొంతమంది సాహచర్యం మనసుని ఉత్తేజితం చేస్తుంది. ఒంటరితనంతో బాధపడేవార్ని ఎవరైనా పలకరిస్తే వారి ఆనందానికి అవధులే ఉండవు. అలాంటిది ప్రమాదం బారినపడిన ఓ వ్యక్తిని అతనిష్టపడే మరోనటి కలిసి యోగక్షేమాలడిగితే ఎలా ఉంటుంది? ఆ సంగతి వివేక్ ఒబెరాయ్‌నే అడుగుదాం. నటి ఐశ్వర్యారాయ్ తనని కలిసి ప్రమాదం గురించి, ఆ తరువాత జరిగిన చికిత్స గురించి వాకబు చేసిందంటున్నాడు వివేక్. ఐస్ రాకతో వివేక్ బాధంతా మర్చిపోయి ఉత్సాహంగా ఉన్నాట్ట. మణిరత్నం కొత్త చిత్రం 'కోల్‌కతా' షూటింగ్‌లో ప్రమాదానికి గురైన వివేక్‌ని లండన్‌లో బిజీగా ఉన్న ఐశ్వర్యారాయ్ ఫోన్‌లో ఎప్పటికప్పుడు కాంటాక్ట్ చేసేదని సినీ వర్గాలు చెబుతున్నాయి.**



"గురువుగారూ.. రైల్వేస్టేషన్‌కు వెళుతున్నాను. ట్రైన్ అయితే ఎలాంటి చెక్‌పోస్ట్‌లు ఉం డవు కదా!"

"బీప్...బీప్..."

"గురువుగారూ.. మధ్యలో బీప్ సౌండ్ వస్తోంది"

"చూస్తాంలే లంబో. నేను చాలా గ్రేట్. బై ది బై నువ్వు కూడా. నీ ప్రాజెక్ట్ వర్క్ గ్రాండ్ సక్సెస్. ఈ శుభ సందర్భంలో దొంగల కాలేజీ తరపున నీకు '420' గ్రేడ్ ప్రజెంట్ చేస్తున్నాను"

ఒక్కసారిగా దొంగల కాలేజీ అంతా చప్పట్లతో దద్దరిల్లిపోయింది. బంగార్రాజు ఒక్కసారి లేచి అందరికీ అభివాదం చేసి కూర్చున్నాడు.

'హుర్రే! ఆన్‌లైన్ చోరీ గ్రాండ్ సక్సెస్. ఐయామ్ రియల్లీ గ్రేట్' తనలో తానే పొంగిపోయాడు బంగార్రాజు.

"బీప్...బీప్...బీప్"

"గురువుగారూ, మీకు నా రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు. ఇది నిజంగా వరల్డ్ రికార్డ్. '420' గ్రేడింగ్ పొందిన ఫస్ట్ గ్రాడ్యుయేట్‌ని నేనే అయినందుకు నిజంగా గర్విస్తున్నాను. కానీ మన కాలేజీ రూల్స్ ప్రకారం కోర్సు కంప్లీట్ చేసాక మళ్లీ మీతో మాట్లాడకూడదు. ఇటు వైపే రాకూడదు. ఎవరితోనూ రిలేషన్స్ మెయిన్‌టైన్ చేయకూడదు అనేదే చాలా బాధగా వుంది"

"బీప్...బీప్...బీప్..."

"డోంట్‌వర్రీ మైడియర్ బోయ్! ప్రపంచంలో మొదటిసారిగా ఆన్‌లైన్ చోరీని బంగార్రాజు నిర్వహించాడని మన దొంగల కమ్యూనిటీ అంతా జేజేలు చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా నా పేరు మార్మోగిపోవాలి. నాకు అవకాశం ఉన్నంత వరకూ ఇది ప్రపంచానికి చాటిచెప్పాలి. ఇదే నువ్వు నాకిచ్చే గురుదక్షిణ" ఆవేశంగా చెప్పుకుపోయాడు బంగార్రాజు.

"బీప్...బీప్...బీప్..."

"గురువుగారూ.. మీకు ఏదో ఫోన్ వస్తున్నట్టుంది. నేను స్టేషన్‌కి వచ్చేసా! ఓ ట్రైన్ ఉంది. లగేజీ అంతా ట్రైన్‌లో వేయించాను. టికెట్ తీసే టైమ్ కూడా లేదు. ఫోన్ చూడండి. నేను మళ్లీ చేస్తాను"

"ఫరవాలేదు శిష్యా! ఫోన్ ఇప్పుడు వస్తుంది. మళ్లీ రావచ్చు. కానీ నువ్వు ఇప్పుడు వెళ్లిపోతే మళ్లీ మనం కలిసి మాట్లాడుకునే అవకాశమే రాకపోవచ్చు.

టిక్కెట్ లేకపోయినా ఫరవాలేదు. టీటీఈ వస్తే చేతిలో రెండొందలు కొట్టు. కానీ ఈ ట్రైన్ మాత్రం మిస్ చేయకు. ఎందుకంటే ఆలస్యం అమృతం విషం" హెచ్చరించాడు బంగార్రాజు.

"ఓకే గురువుగారూ. ట్రైన్‌లో వున్నా. ఇది సూపర్ ఫాస్ట్‌లా వుంది. ఏ ఊరు వెళుతుందో కూడా చూడలేదు. చాలా ఫాస్ట్‌గా పోతోంది"

"కంగ్రాట్స్ లంబో. నువ్వు, నేనూ కూడా ఒక సంచలన విజయం సాధించాం. ఇది దొంగతనాల చరిత్రలో ఒక నూతన అధ్యాయం. ఒక మధుర ఘట్టం"


"బీప్...బీప్...బీప్..."

"గురువుగారూ ట్రైన్ వేరే స్టేట్‌లోకి వచ్చింది. సెల్ సిగ్నల్ పోతోంది. ఇక పనిచేయదు. నెట్‌వర్క్ లేదు. ఏ నిముషంలో అయినా ఫోన్ కట్ కావచ్చు. (బీప్...బీప్...బీప్...) మీకేదో ఫోన్ వస్తున్నట్టుంది. అటెండ్ చేయండి. నేను ఎక్కడికి వెళ్లినా మీ పేరు తలుచుకుంటాను. గురుదక్షిణగా ఈ సొత్తులో సగం వాటా ఇస్తానంటే ఇది నా సంపాదన అని వద్దన్నారు. ఇక ఉంటా. అందరికీ నమస్కారాలు చెప్ప..." లంబో చెప్తుండగానే ఫోన్ కట్ అయింది.

బీప్...బీప్...బీప్...ట్రింగ్...ట్రింగ్...ట్రింగ్...

సుమారు గంట నుండి తెగ విసిగిస్తున్న ఈ కాల్ గురించి విసుక్కుంటూ ఫోన్ అటెండ్ చేసాడు బంగార్రాజు.

"ఏమయ్యా! గంట నుండీ ఫోన్



చేస్తుంటే ఏమొచ్చింది నీకు? పుట్టినరోజు నాడు పోయేకాలమా?" అట్నుంచి కాంతం ఏదో చెప్పబోతుండగా-

"కాంతం! నేననుకొన్నది సాధించానే. సక్సెస్ అయ్యాక చెబుదామని ఆగాను. ఇంతకీ అదేంటో తెలుసా?" ఆత్రుతగా చెప్పబోయాడు.

"ఓరి మగడో! ఏంటి నువ్వు చెప్పేది? ఉన్న ఫళాన ఇంటికి రా! ఇక్కడంతా దిబ్బ అయింది" శోకాలు తీస్తూ ఏడవసాగింది కాంతం.

బంగార్రాజు మనసేదో కీడు శంకించింది.

"ఓరి దేవుడో.. ఏమయ్యోవ్.. ఎంత పని జరిగిందిరో నాయనా. నెలరోజుల నుంచి ఒక్క సినిమా కూడా చూడలేదని మార్నింగ్ షో సినిమాకి వెళ్లాను.

ఇంటికి వచ్చేటప్పటికి ఇల్లంతా గుల్లయిపోయింది.

ఎవడో దొంగవెధవ పూచిక పుల్ల కూడా మిగల్చలేదు. కూటికి కూడా దరిద్రుడులాగున్నాడు. నీ పుట్టిన రోజు కదా అని బిరియానీ చేసిపెట్టా. అది కూడా ఊడ్చి పారేసాడు. ఇంత దరిద్రుడు ఎక్కడైనా ఉంటాడా? అయ్యో దేవుడా. వచ్చేటప్పుడు ఆ దారినే పోలీస్ కంప్లయింట్ ఇచ్చిరా" నెత్తీనోరూ బాదుకుంటూ మొత్తుకుంది కాంతం.

ఒక్క క్షణం బంగార్రాజుకి కాళ్లకింద భూమి కదిలినట్లు అనిపించింది.బంగార్రాజు ముఖంలో కత్తివాటుకి నెత్తురు చుక్క లేకుండా పోయింది. తన ఫీలింగ్స్ బయట పడితే మొదటికే మోసం వస్తుందని ముఖాన నవ్వు పులుముకున్నాడు.

ఓ ప్రక్క దొంగల కాలేజీ అంతా చప్పట్లతో మారుమోగిపోతుంటే.. బంగార్రాజుకి తను డైరెక్ట్ చేసిన 'ఆన్‌లైన్ చోరీ' యాక్షన్ రీప్లే కళ్లముందు కంటిన్యూ అవ్వసాగింది.

'పోలీస్ కంప్లయింట్ ఇస్తే? అమ్మో! తనకు ఇక అన్నీ రాజభోగాలే! బతికుంటే బిచ్చమెత్తి బఠాణీలు తినైనా బతకొచ్చు' మనసులోనే తన దొంగల కాలేజీకి ఒక అంతిమ నమస్కారం పెట్టుకొని "మళ్లీ కలుద్దాం" అని ప్రకటించి, వెనక్కు తిరిగి చూడకుండా తడబడుతున్న అడుగులతో 'కామ్'గా ఇంటిదారి పట్టాడు... ది గ్రేట్ బంగార్రాజు!

## సుస్మితబాధ

**నడుంనొప్పితో బెడ్‌రెస్ట్ తీసుకుంటున్న అందాలతార సుస్మితాకి టైం కలిసొస్తున్నట్టు లేదు. పెంపుడుకూతురుతో కలిసి లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్న సుస్మితకి ప్రొఫెషనల్‌గా అంత సంతృప్తి కన్పించడం లేదు. కాగా కొత్త చిత్రంతో తనకి హాలీవుడ్ ఆఫర్లు వస్తాయని ఆశిస్తోంది. అయితే ఈ చిత్రం 'అస్తిత్వ'కి రిమేక్ అంటున్నారు సినీజనం.**